ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.13.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభల బడ్జెట్ సమావేశాల మొదటి విడత ఈరోజు ముగుస్తుంది. విరామం అనంతరం వచ్చే నెల 9వ తేదీన బడ్జెట్ సమావేశాల రెండో విడత కోసం సమావేశమవుతాయి.

2. దేశంలో కోడైన్ ఆధారిత దగ్గు సిరప్ వినియోగం వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని కేంద్ర ఆరోగ్య మంత్రి జె. పి. నడ్డా తెలిపారు.

1. ఈరోజు ప్రపంచ రేడియో దినోత్సవం జరుపుకుంటున్నారు.

2. ICC టీ 20 క్రికెట్ ప్రపంచ కప్పు పోటీలో ఈరోజు ఆస్ట్రేలియా - జింబాబ్వే తోనూ, కెనడా - యూఏఈ తోనూ, యుఎస్ఏ - నెదర్లాండ్స్ తోనూ ఆడతాయి.

**LS – ADJOURN:**

పార్లమెంట్ ఉభయ సభల బడ్జెట్ సమావేశాల మొదటి విడత ఈరోజు ముగుస్తుంది. విరామం అనంతరం వచ్చే నెల 9వ తేదీన బడ్జెట్ సమావేశాల రెండో విడత కోసం సమావేశమవుతాయి. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో వివిధ అంశాలపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల కారణంగా లోక్‌సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ ప్రారంభమైన వెంటనే అధ్యక్ష స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ మాజీ ఎంపీ భగవాన్ దాస్ రాథోర్ జనవరి 21న మరణించిన సందర్భంగా సంతాప సూచక ప్రకటన చేశారు. అనంతరం సభ సభ్యులు మరణించిన నాయకుడికి గౌరవ సూచకంగా నిశ్శబ్దంగా నిలబడి నివాళులర్పించారు. ఆ తర్వాత ప్రశ్నోత్తరాలను ప్రారంభించారు. కోడైన్ ఆధారిత దగ్గు సిరప్ వినియోగంతో

సంభవించిన మరణాలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య మంత్రి జే.పీ. నడ్డా సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించారు. అయితే ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల కారణంగా ఆయన తన సమాధానాన్ని పూర్తిచేయలేకపోయారు. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే తదితర పార్టీల సభ్యులు సభ మధ్యభాగానికి వచ్చి నినాదాలు చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇతర సభ్యులు మాట్లాడే అవకాశం కల్పించేందుకు సభ సజావుగా నడవనివ్వాలని సంధ్యా రాయ్ సభ్యులను కోరారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**RAJYA SABHA:**

రాజ్యసభ కార్యకలాపాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. సభ్యులు ప్రైవేట్ బిల్లులను సభకు సమర[పించారు. సభాపతి సి.పి. రాధాకృష్ణన్ రాష్ట్రపతి నుంచి వచ్చిన సందేశాన్ని చదివారు. జనవరి 28న ఉభయ సభల సంయుక్త సమావేశంలో చేసిన ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపినందుకు రాజ్యసభ సభ్యులకు రాష్ట్రపతి ద్రుపడి ముర్ము ధన్యవాదాలు తెలియజేసినట్లు ఆ సందేశంలో పేర్కొన్నారు. అనంతరం జీరో అవర్‌లో వివిధ రాజకీయ పార్టీల సభ్యులు అత్యవసర ప్రజా ప్రాధాన్యత అంశాలను సభాపతి అనుమతితో ప్రస్తావించారు.

NSD

**PM SEVA TEERTH:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు జాతీయ రాజధానిలో సేవా తీర్థ్ భవన సముదాయానికి ప్రారంభోత్సవం చేయనున్నారు. సేవా తీర్థ్ , కర్తవ్య భవన్-1 2లను అధికారికంగా ప్రారంభించి సాయంత్రం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఆధునిక , సమర్థవంతమైన, పౌర కేంద్రిత పాలనా వ్యవస్థ నిర్మాణానికి కట్టుబాటుగా ఈ ప్రారంభోత్సవం నిలుస్తుంది. సేవా తీర్థ్‌లో ప్రధాన మంత్రి కార్యాలయం , జాతీయ భద్రతా మండలి సచివాలయం , కేబినెట్ సచివాలయం

వంటి కార్యాలయాలు ఒకేచోట ఏర్పాటు చేశారు. కర్తవ్య భవన్- 1 2లో పలు ముఖ్య మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పని చేస్తాయి.

NSD

**REV. SHIVRAJ SINGH - RAHUL GANDHI:**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ రైతుల పట్ల రాహుల్ గాంధీకి శ్రద్ధ లేదని. రైతుల సాధికారతపై ఆయనకు అసౌకర్యమేనని , పలు సందర్భాల్లో దేశవ్యతిరేక వ్యాఖ్యలు చేశారని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల సంక్షేమాన్ని ఎప్పుడూ ప్రాధాన్యంగా తీసుకున్నారని చెప్పారు. ఇటీవల అమెరికాతో కుదిరిన ఒప్పందం రైతుల ప్రయోజనాలను పూర్తిగా రక్షిస్తుందని పేర్కొన్నారు.

NSD

## PIYUSH GOYAL - RAHUL GANDHI:

వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ కూడా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని విమర్శించారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేసి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని గోయల్ ఆరోపించారు . నకిలీ కథనాల ద్వారా రైతు సమాజాన్ని తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం వివిధ పథకాలు విధాన నిర్ణయాల ద్వారా రైతుల సంక్షేమం సౌభాగ్యానికి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని కేంద్ర మంత్రి తెలిపారు.

**(S/B- PIYUSH GOYAL)**

NSD

## LS-DRUG DEATH:

దేశంలో కోడైన్ ఆధారిత దగ్గు సిరప్ వినియోగం వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని కేంద్ర ఆరోగ్య మంత్రి జె. పి. నడ్డా తెలిపారు. నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ నడ్డా, ఏదైనా ఔషధంతో సంబంధం ఉన్న మరణ ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే కూలంకషంగా తనిఖీలకు ఆదేశిస్తుందని చెప్పారు. మానవ వినియోగానికి అనర్హంగా ఏ ఔషధం తేలితే, దాన్ని వెంటనే మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటామని వెల్లడించారు. ఔషధ భద్రతను నిర్ధారించేందుకు సమగ్ర నియంత్రణ విధానం అమలులో ఉందని, దానిని ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

NSD

**RADIO-DAY**

ఈ రోజు ప్రపంచ రేడియో దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న ఈ దినోత్సవాన్ని 1946లో యునైటెడ్ నేషన్స్ రేడియో స్థాపించిన రోజును స్మరించుకునేందుకు జరుపుకుంటారు . ఈ ఏడాది "రేడియో కృత్రిమ మేధస్సు: ఏఐ ఒక సాధనం, స్వరం కాదు." అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ప్రపంచ రేడియో దినోత్సవం 2026 సందర్భంగా, ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ ఆకాశవాణి, యునెస్కో సహకారంతో ప్రపంచ రేడియో దినోత్సవ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తన సందేశంలో, సామాన్య ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో రేడియో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి రేడియో వింటూ పెరిగిన అనుభవాలను కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.

**[S/B- DR. L MURUGAN - 23 SECS]**

NSD

**BHUPENDER YADAV- BSI:**

బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (బీఎస్ఐ) 137వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోని సమృద్ధమైన వృక్ష వైవిధ్యాన్ని అన్వేషించడం, లిఖితపరచడం సంరక్షించడం వంటి రంగాల్లో బీఎస్ఐ శతాబ్దానికి పైగా కీలక పాత్ర పోషించిందని సోషల్ మీడియా పోస్టులో యాదవ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పచ్చదనంతో కూడిన భారత నిర్మాణంలో సంస్థ తన విజయపథాన్ని కొనసాగిస్తుందనే నమ్మకాన్ని కేంద్ర మంత్రి వ్యక్తం చేశారు.

NSD

**SHE BOX-CONFERENCE:**

'కార్యస్థలాల్లో మహిళల భద్రతపై జాతీయ సదస్సు (SHe-Box)'ను మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రేపు న్యూఢిల్లీలో నిర్వహించనుంది. అన్ని రంగాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వేధింపుల రహిత పని వాతావరణం కల్పించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. అలాగే 2013 నాటి 'పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం పరిష్కారం చట్టం ( POSH Act)' అమలును బలోపేతం చేసే మార్గాల గురించి కూడా ఈ సదస్సులో చర్చిస్తారు. కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణ దేవి, రాష్ట్ర మంత్రి సావిత్రి ఠాకూర్తో పాటు కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల సీనియర్ ప్రభుత్వ అధికారులు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా జాతీయ కార్యస్థల భద్రత ప్రతిజ్ఞ కూడా నిర్వహిస్తారు. మంత్రిత్వ శాఖ 2024 ఆగస్టులో SHe-Box పోర్టల్ను ప్రారంభించింది. మహిళలు ఫిర్యాదు చేసేందుకు వినియోగదారులకు అనుకూలమైన, బహుభాషా సింగిల్-విండో వేదిక.

NSD

**MEA - INDIA AI SUMMIT:**

రాబోయే ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్కు ముందు ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా కార్యక్రమాలు నిర్వహించామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గ్లోబల్ సౌత్లో

జరుగుతున్న తొలి గ్లోబల్ ఏఐ సమ్మిట్ ఇదేనని పేర్కొంది. 'సర్వజన హితాయ , సర్వజన సుఖాయ' అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతుంది.

NSD

**T20 CRICKET WORLD CUP:**

పురుషుల టీ20 ప్రపంచ కప్‌లో భారత్ నమీబియాను 93 పరుగుల తేడాతో ఓడించింది. ఈ రోజు మూడు మ్యాచ్ లు జరుగుతాయి. మొదటి మ్యాచ్ లో కొలంబోలోని ప్రేమదశ స్టేడియం లో జరిగే గ్రూప్ a మ్యాచ్ లో Australia Zimbabweతో ఆడుతోంది. ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియం లో జరిగే గ్రూప్ d మ్యాచ్ లో Canada UAEతో మధ్యాహ్నం 3 గంటలకు ఆడుతుంది. చెన్నై లో group A మ్యాచ్ లో సాయంత్రం 7 గంటలకు USA Netherlandsతో తలపడుతుంది.

NSD

**NEELAM : SAPNA DPP 13.02.2026**
**LS - ADJOURN**

Lok Sabha has been adjourned till 12 noon following opposition uproar over various issues during Question Hour. When the House assembled for the day, the Presiding officer Sandhya Ray made an obituary reference over the demise of former MP Bhagwan Dass Rathor, who passed away on 21st January. The House also observed silence as a mark of respect to the departed leader.

After that the Presiding officer took up Question Hour in which Union Health Minister J P Nadda tried to reply to a question on deaths due to consumption of Codeine based cough syrup but he could not complete his reply following opposition uproar. The opposition members including Congress, TMC and DMK among others trooped into the well and started sloganeering. She urged members to allow the House to function so that the other members could speak during Question Hour. The opposition members continued with their protest, leading to the adjournment of the House till 12 noon.

**<><>DIPENDRA/MAIL/1133 HRS**

**NEELAM : SAPNA DPP 13.02.2026**
**RAJYA SABHA**

The Rajya Sabha has begun its proceedings on the last day of the first phase of the Budget session, with the members, laying papers on the table. Chairman C.P. Radhakrishnan read a message from the President, saying that she had received the expression of thanks by the members of the Rajya Sabha

for the address delivered to both Houses of the Parliament assembled together on 28th of January. The House also took up Zero Hour, where the Members from different political parties have raised issues of urgent importance with permission of Rajya Sabha Chairman C P Radhakrishnan.

**<><>SANJEEV JASROTIA/MAIL/1132 HRS**

**TRIPTI MP-I 13.02.2026**

**PM SEVA TEERTH**

Prime Minister Narendra Modi will unveil the name of the building complex Seva Teerth in the National Capital today. The Prime Minister will also formally inaugurate Seva Teerth and Kartavya Bhavan-1 and 2 and address a public programme at Seva Teerth in the evening. The inauguration reflects Prime Minister Modi's commitment to building a modern, efficient, accessible and citizen-centric governance ecosystem. Seva Teerth houses the Prime Minister’s Office, the National Security Council Secretariat, the Cabinet Secretariat, all of which were previously located across different locations. The new building complexes consolidate administrative functions within modern, and future-ready facilities. Kartavya Bhavan-1 and 2 accommodate several Key ministries.

**<><>CB/0508**

**TRIPTI MP-I 13.02.2026**

**SHIVRAJ SINGH - RAHUL GANDHI**

Agriculture Minister Shivraj Singh Chouhan today launched a sharp attack on Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi, saying that Mr Gandhi has little concern for the country’s farmers. In a social media post, Mr Chouhan said, Rahul Gandhi has never been comfortable with the empowerment of farmers and he has been seen repeatedly making anti-national statements. The Agriculture Minister said that Mr Gandhi broke all records of lying and he is trying to create confusion among the people by spreading lies.

**(S/B- CHAUHAN)**

Mr Chouhan emphasized that Prime Minister Narendra Modi has consistently prioritised farmers’ welfare, stating that every major decision of the government has been taken keeping farmers’ interests in mind. He said, the recently signed agreement with the United States fully safeguards farmers’ interests. The Union Minister added that the interests of the country's foodgrain-producing farmers, and fruit and vegetable growers have been completely safeguarded in this agreement.

**(S/B- CHAUHAN)**

**<<>> VISHNU/MAIL/0421**

**TRIPTI MP-I 13.02.2026**

**PIYUSH GOYAL - RAHUL GANDHI**

Commerce and Industry Minister Piyush Goyal has accused the Leader of Opposition in the Lok Sabha, Congress leader Rahul Gandhi of spreading misinformation and making baseless allegations. In a social media post, Mr Goyal said, Mr Gandhi is attempting to mislead and provoke the farming community through fake narratives. The Union Minister said that the government under Prime Minister Narendra Modi has consistently prioritised the welfare and prosperity of farmers through various schemes and policy decisions. He also asserted that, in the recent trade deal with the United States, the interests of the country's farmers have been fully protected.

**(S/B- PIYUSH GOYAL)**

Mr Goyal noted that several Indian agricultural products, including Basmati rice, fruits, spices, tea and marine items, are expected to gain improved market access, which will boost exports and enhance farmers' incomes. He also said, expanded opportunities for cotton textile exports will increase demand for cotton and benefit cotton growers. The Minister further reassured that the trade agreement will create new export opportunities and lead to higher demand and better prices for agricultural produce. Mr. Goyal reiterated that the government remains committed to protecting farmers' interests and ensuring their long-term prosperity.

**(S/B- PIYUSH GOYAL)**

**<><><> VISHNU/MAIL/0416**

**NEELAM : SAPNA DPP 13.02.2026**

**LS-DRUG DEATH**

Union Health Minister J. P. Nadda has said that no deaths have been reported due to the consumption of codeine-based cough syrup in the country. Replying to supplementaries during Question Hour in the Lok Sabha today, Mr. Nadda said that whenever any case of death linked to a drug comes to light, the government immediately orders an inspection. He stated that if any medicine is found unfit for human consumption, it is promptly recalled from the market. The Minister emphasised that a well-established regulatory procedure is in place to ensure drug safety, and it is being strictly followed by the government.

**<><>DIPENDRA/1158**

**WORLD RADIO DAY**

World Radio Day is being observed today. The Day is observed on 13th February every year to commemorate the establishment of United Nations Radio in 1946. The theme this year is "Radio and Artificial Intelligence: AI is a tool, not a voice." To mark World Radio Day 2026, Akashvani Raipur, Chhattisgarh, in collaboration with UNESCO, is organising a World Radio Day Conclave today. In his message

on World Radio Day, Minister of State for Information and Broadcasting Dr L Murugan has said radio plays a crucial role in disseminating information to the common people. He also recounted listening to the radio while growing up.

**[S/B- DR. L MURUGAN - 23 SECS]**

**NEELAM DP-I 13.02.2026**

**BHUPENDER YADAV- BSI**

Union Environment Minister Bhupender Yadav has extended his greetings to the Botanical Survey of India (BSI) on the occasion of its 137th Foundation Day. In a social media post, Mr Yadav said that BSI has played a vital role in exploring, documenting, and conserving the rich plant diversity of the country for over a century. The Union Minister also expressed confidence that the organisation will continue its success in ensuring a greener future.

**<><><> VISHNU/1131 HRS**

**NEELAM DP-I 13-02-2026**

**SHE BOX-CONFERENCE**

Ministry of Women and Child Development will organise a 'National Conference on Safety of Women at Workplace, (SHe-Box) at Vigyan Bhawan in New Delhi tomorrow. The Conference aims to create safe, dignified, and harassment-free workplaces for all women across sectors, and to strengthen the implementation of the Sexual Harassment of Women at Workplace (Prevention, Prohibition and Redressal) Act, 2013. Union Women and Child Development Minister Annpurna Devi, Minister of State Savitri Thakur and senior government officials from Central Ministries, departments, States and Union Territories will join the conference. A National Workplace Safety Pledge will also be administered on the occasion. The Ministry launched the SHe-Box portal in August 2024 as a secure, user-friendly, multilingual single-window platform with strict confidentiality, allowing online complaint filing, automatic forwarding to the concerned Internal or Local Committee, and real-time tracking to enhance transparency and accountability for assisting the stakeholders for effective implementation of the POSH Act. The portal serves as a resource hub, enabling workplaces to upload compliance-related information, including committee details, annual reports, and awareness and training initiatives.

**PRIYA/1055 HRS**

**GAURAV EP I 12.2.26**

**MEA - INDIA AI SUMMIT**

External Affairs Ministry today said over 80 events were conducted by Indian Missions and Posts ahead of the upcoming India-AI Impact Summit across the world as a build-up to the main event. It highlighted that the upcoming India-AI Impact Summit is the first-ever global AI Summit to be hosted in the Global South. The theme of this summit is 'Sarvajan Hitaya, Sarvajan Sukhaya - Welfare for All, Happiness of All' and is based on three sutras or guiding principles - people, planet and progress. It will focus on seven chakras including

Human Capital, Inclusion for Social Empowerment, Safe and Trusted AI, Resilience, Innovation, and Efficiency, Science, Democratizing AI Resources and AI for Economic Growth and Social Good.

**<><>Suparna/2102 hrs**